# 15

# "తీర్పు తీర్చకుడి"

## (మత్తయి 7:1, 2)

కొండమీది ప్రసంగ అధ్యయనములో భాగంగా మనం మత్తయి 7వ అధ్యాయమునకు వచ్చాము. ఈ అధ్యాయంలో విభిన్న అంశములను నేర్చుకొనబోతున్నాం. యిందునుబట్టి కొంతమంది ఈ అధ్యాయాన్ని విభిన్న పాఠముల సమాహారముగా ఎంచుతారు. అయితే దీన్ని నిశితంగా పరిశీలిస్తే, రెండు ప్రాథమిక అంశాలలో ఈ విభిన్న బోధలన్నీ యిమిడి యున్నట్లుగా చూస్తాం. మనము ఈ లోకంలో నివసిస్తుండగా యితరులతో ఎలాంటి సంబంధం కలిగియుండాలన్న విషయాన్ని మొదటిగా చూస్తాం. అలాగే దేవునికి విధేయులమై యుండుటలో గల ప్రాముఖ్యతను రెండవదిగా చూస్తాం.

క్రైస్తవులుగా మనం యితరులతో సత్సంబంధం కలిగి జీవించడం మనకు ఒక సవాలు. ఈ విషయమై యిదివరకే కొండమీది ప్రసంగంలో ఎన్నో సూచనలు చేయబడ్డాయి. యితరుల యెడల కనికరంగల వారమైయుండాలి (5:7), సమాధాన పరచువారమైయుండాలి (5:9), మంచి ప్రభావము చూపే వారమైయుండాలి (5:13–16), మన సహోదరుని యెడల ద్వేషముగా నుండకుండ వారితో సమాధానపడాలి (5:21–24). అలాగే, మనలను హింసిస్తున్నవారి యెడల ఎలా నడుచుకోవాలో కూడ ప్రభువు తెలియజేస్తున్నారు (5:38–48). ఇప్పుడు 7:1–12 వాక్య భాగమంతయు ఈ ప్రాముఖ్య అంశమునకు కేటాయించ బడింది.

ఈ వచనాలనుండి ఆరు సూత్రములను మనం నేర్చుకోవచ్చు. యితరులతో ఎలా నడుచుకోవాలో, ఈ ఆరు సూత్రములు తెలియజేస్తున్నాయి. మొదటి రెండు వచనాలలోనే ఒక సూత్రమును మనం రాబట్టవచ్చు. మొదటి రెండు వచనములు తీర్పును గురించి తెలియజేస్తున్నాయి. కాబట్టి ఈ పాఠమును, "తీర్పు తీర్చకుడి" అని పిలుస్తున్నాను.[1] మిగతా ఐదు సూత్రములను "యితరులతో కలసియుండడం," అన్న పాఠమును ఈ పుస్తకములో చూస్తాము.

### ప్రభువు ఏమి ఆజ్ఞాపించారు (7:1ఎ)

మనం యితరులతో కలిసియుండాలంటే, మొదటిగా మనం తీర్పు తీర్చడం మానివేయాలి. "మీరు తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మును గూర్చి తీర్పు తీర్చబడదు" అన్న మాటలతో వాక్యం ప్రారంభమవుతుంది. తన మాటలు వింటున్నవారు తీర్పు తీర్చే స్వభావాన్ని వదులుకోవాలన్న భావనను అసలు మాటలలో చూస్తాము.[2] "యితరులను విమర్శించుట మానండి" అన్న మాటను విల్లియమ్స్ తర్జుమాలో చూస్తాము.[3]

#### విశ్వవ్యాపిత అవసరతను గుర్తించుట

మన సంబంధ బాంధవ్యాల గురించి ప్రభువు చెప్పిన మాటలు నకారాత్మక ధోరణిలో

ప్రారంభమైనాగాని, అవి బంగారు సూత్రముతో ముగిస్తున్నాయి. ప్రభువు యిలా ప్రారంభించుటకు అనేక కారణాలున్నాయి. ఆయన ఈ వాక్య భాగాన్ని ఒక హెచ్చరికతో ఆరంభించారు. ఎందుకంటే, తన శ్రోతలకు బుద్ధి చెప్పాలన్నది ఆయన ఉద్దేశం. ఈ నాడు కూడ మనకు యిలాంటి హెచ్చరిక అవసరం. మత్తయి 7:1లో యేసు మనకు యిచ్చిన ఆజ్ఞను మీరకుండా ఏనాడు ఇరవైనాలుగు గంటల సమయం గడవదు. ఈ మిగతా ఆజ్ఞలకంటే ఈ ఆజ్ఞను మీరడం వలన మన సంబంధాలు మరింత నాశనమవుతాయి.

**చెడు ప్రభావమునకు మారుగా**

ప్రభువు తీర్పు విషయాన్ని ప్రస్తావించుటకు మరో కారణం ప్రభుని మనసులో శాస్త్రులు మరియు పరిసయ్యులు ఉండడం.[4] లూకా ప్రకారం, ప్రభువు ఎక్కడకు వెళ్ళినా వారు ఆయన్ను వెంబడిస్తూ, ఆయన మాటలలో ఏదయినా కారణమును వెదకిపట్టుకోవాలని ప్రయత్నించారు (లూకా 6:1-7 చూడు). యోహాను ప్రకారం, ఆయన శత్రువులు (పరిసయ్యులు సహా) ఆయనను చంపడానికి అప్పటికే ప్రయత్నిస్తున్నారు (యోహాను 5:18 చూడు).

యేసు ఖండిస్తున్న తీర్పు విషయంలో శాస్త్రులు మరియు పరిసయ్యులు అపరాధులైయున్నారు. సమాజంలో పెద్ద వర్గాలైన సుంకరులు (లూకా 18:9-14). సమరయులు, అన్యజనులను వారు ఖండించారు. సమాజంలోని అందరికంటే తామే ఉత్తములమన్న భావనలో వారుండేవారు. యితరులను తక్కువ చూపుతో చూసి వారిపట్ల జాలిని ప్రదర్శించారు. మన యొక్క సంబంధాలు యితరులతో మెరుగ్గా ఉండాలంటే, "మన నీతి శాస్త్రుల మరియు పరిసయ్యుల నీతికంటే అధికముగానుండాలి" (మత్తయి 5:20).

**వ్యతిరేకార్థకమును తొలగించడం**

యితరులతో మన సంబంధముల విషయాన్ని మొదట నకారాత్మక ధోరణిలో ప్రారంభించి, తరువాత వాటి గురించిన మంచిని తెలియజేయుటకే యేసు ఈ విధంగా తన సందేశమును ఆరంభించియుండవచ్చు. మనం విత్తనములు విత్తుటకు ముందు మొదట కలుపును తొలగిస్తాం. కారణమేదయినా, యితరులతో మన సంబంధం గురించి చెప్తూ క్రీస్తు ఈ మాటలతో ప్రారంభిస్తున్నారు: "మీరు తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మును గూర్చి తీర్పు తీర్చబడదు."

## యేసు ఏమని చెప్పుటలేదు (7:1ఎ)

బైబిలు జ్ఞానంలేని లోక సంబంధమైన మనసత్వంగలవారికి కొన్ని వాక్యాలు తెలిసే ఉంటాయి. వాటిలో యిది ఒకటి.[5] ఏ మతాన్ని నమ్మని వారికి సహితం, "మీరు తీర్పు తీర్చకుడి, మీకు తీర్పు తీర్చపడదు" అన్న KJV సత్యాన్ని ఎరిగే ఉంటారు.

తప్పులు చేసిన అనేకమంది నోట నేను మాటను విన్నాను. "తీర్పు తీర్చ వద్దు" అన్న మాటకు వారు, తమను ఎవరూ కూడ దోషులమని చెప్పకూడదన్న అర్థంతో తీసుకున్నారు. తమ మార్గములను విడిచి పెట్టని, పశ్చాతాపపడని పాపులకు ఘోరమైన పరిస్థితి ఉంటుందని ప్రతి క్రైస్తవుడు యితరులను హెచ్చరించాలన్న విషయాన్ని వీరు విస్మరిస్తుంటారు. యేసు దీన్నే బోధిస్తున్నారా? మత్తయి 7:1లోని "తీర్పు" అను మాటకు అర్థం *తెలుసుకునే* ముందు, దీని

అర్థం ఏది *కాదు* అన్న విషయాన్ని చూద్దాం.

### సివిల్ తీర్పునకు వ్యతిరేకం కాదు

పరిశుద్ధ గ్రంథంలోని ఏ వాక్యము ఒకదానితో నొకటి విబేధించదు కాబట్టి ఈ లోకములోని న్యాయపర తీర్పునకు వ్యతిరేకముగా మనముండవలెనని ప్రభువు బోధించుట లేదు (న్యాయపర తీర్పు అంటే మన ప్రాంతములలోని న్యాయస్థానములలో జరిగే తీర్పు). న్యాయస్థానాలలోని జడ్జీలకు తీర్పు తీర్చే హక్కును దేవుడే యిచ్చాడు (1 పేతురు 2:13, 14; తీతు 3:1; రోమీయులకు 13:1 చూడు).

### సంఘ క్రమశిక్షణను నిర్మూలించుట లేదు

"సరే ఈ వాక్య భాగం న్యాయస్థానముల తీర్పును గురించి చెప్పుట లేదు. సంఘంలోని నాయకులు తమ సంఘ సభ్యుల విషయంలో వారు చేసినది తప్పు అని. వారు క్రమశిక్షణ కలిగియుండాలని వారి గురించి యిచ్చే తీర్పు గురించి యిది చెబుతుందని" కొంతమంది చెబుతారు. సంఘేతర వ్యక్తులే గాక, కొంతమంది సంఘ నాయకులు కూడ యిలాగే భావిస్తుంటారు, "నేను సేవచేస్తున్న సహవాసంలో ఎవ్వరినీ సహవాసంనుండి వేరు చేయలేదు. ఎందుకంటే 'మీరు తీర్పు తీర్చబడకయుండునట్లు మీరు తీర్పు తీర్చకుడి' అని యేసు అన్నారు" అని ఒక సంఘపెద్ద నాతో అన్నాడు.

పరిశుద్ధ గ్రంథంలోని వాక్యాలు ఒకదానితో ఒకటి విబేధించవు అన్న విషయాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాను. ఈ సందర్భంగా, మత్తయి 7:1 వాక్య భాగం సంఘ క్రమశిక్షణను అనుసరించకూడదని బోధించుటలేదు అన్న విషయాన్ని గమనించండి. "తీర్పు తీర్చకుడి" అని చెప్తున్న యేసు సంఘ క్రమ శిక్షణను పాటించుమని చెప్తున్నారు (మత్తయి 18:15–17). అపొస్తలులను సర్వ సత్యములోనికి నడిపించుటకు దేవుడు పరిశుద్ధాత్ముని పంపినప్పుడు (యోహాను 16:13), ఆయన పౌలు మరియు యితరులను సంఘ క్రమశిక్షణను గురించి, దాని ఆవశ్యకతను గురించిన మాటలు వ్రాయడానికి, వారిని ప్రేరేపించాడు (1 కొరింథీయులకు 5:5, 9; 2 థెస్సలొనీకయులకు 3:6, 14, 15; తీతు 3:9–11).

### వ్యక్తిగత తీర్పును ఖండించుట లేదు

"సరే, ఈ వాక్య భాగం సంఘ క్రమ శిక్షణ గురించి మాట్లాడకపోతే, కనీసం యిది వ్యక్తిగతంగా క్రైస్తవుల గురించి అయినా చెబుతుంది. ఎదుటి వ్యక్తి నైతికంగా దోషి అని లేదా సిద్ధాంతపరంగా అతడు తప్పు చేశాడని చెప్పే హక్కు మనకు లేదు" అని ఒకరు అనవచ్చు. పరిశుద్ధ గ్రంథంలోని వాక్యలు ఒకదానితో ఒకటి విబేధించవని మరోసారి స్పష్టం చేస్తున్నాను. మత్తయి 7:1 యితరుల విషయంలో మనం ఎన్నడూ తీర్పు చెప్పకూడదని ఈ వాక్యం బోధించుట *లేదు*. తరువాత పాఠములో 6వ వచనంను అధ్యయనం చేస్తాము, "పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకుడి, మీ ముత్యములను పందుల యెదుట వేయకుడి" ఎవరు "కుక్కలో," ఎవరు "పందులతో" నిర్ధారించుకొనకుండ మనం ఈ ఆజ్ఞకు విధేయులైయుండలేము. తరువాత పాఠములో మత్తయి 7:15–20 వాఖ్య భాగాన్ని అధ్యయనం చేస్తాము. ఇది అబద్ధ ప్రవక్తలను గురించి హెచ్చరిస్తుంది మరియు వారు చేస్తున్న పని "ఫలము" వలన వారు

అబద్ధ ప్రవక్తలని గుర్తించవచ్చు: "వారి ఫలము వలన మీరు వారిని తెలిసికొందురు" (16ఎ వచనం). ("మేము తీర్పు చెప్పే వారము కాదు, మేము ఫలమును పరిశోధించువారము" అని యిదివరకు బోధకులు చెప్పేవారు.) యితరుల విషయంలో మనం యోచించి తీర్పు చెప్పాల్సిన అవసరం ఉందని మరికొన్ని వాక్య భాగములు తెలియజేస్తున్నాయి (రోమీయులకు 16:17; గలతీయులకు 1:8, 9; ఫిలిప్పీయులకు 3:2; 1 యోహాను 4:1).

## యేసు ఏం చెప్తున్నారు (7:1ఎ)

"మన వాక్య భాగంలోని 'తీర్పు' అన్న పదమునకు అర్థం ఏమిటి?" అన్న ప్రశ్నకు సమాధానముగా తెలియాల్సి ఉంది. "తీర్పు" అన్న పదమునకు ఇయ్యబడిన గ్రీకు పదం *krino* దీనినుండే "విమర్శ" (criticize) అన్న ఇంగ్లీషు పదం వచ్చింది. "విమర్శ" అను పదాన్ని సాధారణంగా నకారాత్మక అర్థంలో తీసుకుంటాము. యితరుల దోషములను ఎత్తి చూపడానికి దీన్నే వాడుతాం. కాని "విమర్శ" అను పదమునకు "ఎంచడం, లెక్కించడం" అని అర్థం. లెక్క చూడడం ఎంచడం ఎలాగైనా ఉండవచ్చు. ఇది మంచిగానైనా ఉండవచ్చు లేదా చెడుగానైనా ఉండవచ్చు; యిది ఎదుటి వ్యక్తిని నాశనం చేసేదిగా ఉండవచ్చు లేదా ప్రోత్సహించేదిగా ఉండవచ్చు. "న్యాయమైన తీర్పు తీర్చుడి" (యోహాను 7:24బి) అని ఒక గుంపు వారికి యేసు సలహాయిస్తున్నారు.

ఇతరుల విషయంలో తీర్పు తీర్చకుండయుండుటకు యియ్యబడిన ఆజ్ఞ ఈ మత్తయి 7:1 వాక్యభాగం కాదు. తీర్పు తీర్చే విషయంలో సాక్ష్యాన్ని పరిశీలించి, న్యాయమును ఎంచి, తీర్పు తీర్చగల సామర్థ్యాన్ని దేవుడు యిచ్చారు. అయితే యింకనూ, ఏదో ఒక రకపు తీర్పు తీర్చడాన్ని మనం వ్యతిరేకించాలని, దానికి దూరంగా ఉండాలని యేసు బోధిస్తున్నారు. యేసు ఖండిస్తున్న *విభిన్న రకాల* తీర్పులను గురించి చూద్దాం.

### దురభిమాన తీర్పు

మన నేపథ్యము, మన పక్షపాత ధోరణి, మన ప్రాధాన్యతగల ప్రభావం మన తీర్పుపై పడేలా మనం చేస్తుంటాం. సహజంగానే దీన్ని తప్పించడం చాలా కష్టం. పూర్వము గ్రీకులు ఏదైనా విషయంలో నిజ నిర్ధారణ చేయాలంటే చీకటిలోనే చేసేవారు, తద్వారా వారు నిజాలు రాబట్టేవారు అని ఒక చోట చదివాను. ఎక్కువ మంది యితరుల విషయంలో తప్పుబట్టడానికి కారణం వారిలోని ఆత్మ గౌరవ లేమి అని మానసిక విశ్లేషకులు చెప్తుంటారు. ఒకనికి తనను గురించి తక్కువ భావన ఉన్నయెడల అతడు తనను గురించి ఎక్కువగా చెప్పుకోవచ్చు లేక యితరులను క్రిందకి నెట్టివేయవచ్చు. అయితే ఎక్కువ మంది యితరులను తనకంటే హీనులుగా ఎంచడానికే ప్రయత్నిస్తుంటారు.

### తెలియజేయని తీర్పు

నిజనిజాలన్నిటిని తెలుసుకోకుండానే, పరిస్థితులను గ్రహించకుండానే తొందరపడి మనం తీర్పు తీర్చేస్తుంటాం. కొంతమంది కేవలం అరడజను పరిస్థితుల ఇటుకలను తీసుకుని ఆరోపణ అనే ఎత్తైన గోడను కట్టేస్తుంటారు. ఏం జరిగిందో మనకు తెలియదు, దోషిగా ఆరోపించబడుతున్న వ్యక్తి యొక్క పరిస్థితులు, సందర్భాలను మనం ఎరుగము. ఎదుటి

వ్యక్తి విషయంలో యిది క్షమించదగ్గదా, కాదా అన్న విషయాన్ని మనం పరిశీలించము. "న్యాయమైన తీర్పును తీర్చుడి" అని యేసు చెప్పుటకు ముందు "వెలి చూపును బట్టి తీర్పు తీర్చవద్దు" (యోహాను 7:24) అని ఆయన అంటున్నారు.

### అసాధ్యమైన తీర్పు

యితరుల విషయంలో మనం తీర్పు చెప్పేటప్పుడు ఉద్దేశములకనుగుణంగా తీర్పు చెప్తుతాం. "ఒక మనుష్యుని ఆంతర్యమును ఎరిగియున్న" (యోహాను 2:25) యేసువంటివారము కాము మనము. ఒక మనిషి యొక్క ఉద్దేశములు ఏమిటో మనకు తెలియవు. "అతడు యిలా లేక అలా అని మనం చెప్పగలం." కానీ ఖచ్చితంగా చెప్పలేం. ఎందుకంటే, పౌలు ఈ విధంగా తెలియజేస్తున్నాడు, "ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును?" (1 కొరింథీయులకు 2:11; AB). అలాగే, "తను చాలా అందంగా ఉంటుందని ఆమె అనుకుంటుంది!"; "తను చాలా గొప్పవాడనని అతడు భావిస్తాడు" అన్న మాటలను మనం వింటుంటాం.[6] యితరుల అభిప్రాయముల విషయంలోనూ మనం తీర్పు చెబుతుంటాం.

### కరుణలేని తీర్పు

ప్రజలు చేస్తున్నవాటి పట్ల నీచంగా వ్యాఖ్యానించడమును యేసు ఖండిస్తున్నారు. అలాగాక వారి క్రియలను సాధ్యమైనంత మంచి దృష్టితో సూడాలి. 1 కొరింథీయులకు 13:7 వాక్య భాగం జేమ్స్ మొఫట్ తర్జుమాలో యిలా వ్రాయబడియుంది, "ప్రేమ శ్రేష్ఠమైన వాటిని నమ్ముటకు ప్రయత్నిస్తుంది లేదా ఉత్సాహం సూపుతుంది." ఒక వ్యక్తి ఏం చేశాడన్న విషయం బట్టి ఆ వ్యక్తి గురించి మనకు తెలుస్తుంది. కాని అతడి పనులు మనకు రెండు రకాల భావములను యిస్తాయి: ఒకటి చెడు లేదా మంచి. దీన్నిబట్టి ఒక వ్యక్తి క్రియను బట్టి మనం ఎటువంటి తీర్పును ఇవ్వగలం?

### కఠిన తీర్పు

పైన పేర్కొన్న విభిన్న రకాల తీర్పునకు ప్రతిస్పందనగా మన తీర్పులో మనం కఠినంగా, కౄరంగా వ్యవహరిస్తుంటాం. అలాగాక తీర్పు సమయంలో మనం ప్రేమ, దయతో కూడిన తీర్పునివ్వాలి. "ప్రేమ అనేక పాపములను కప్పును గనుక అన్నిటికంటె ముఖ్యముగా ఒకనియెడల ఒకడు మిక్కుటమైన ప్రేమగలవారై యుండుడి" (1 పేతురు 4:8) అని పేతురు వ్రాస్తున్నాడు. యితరులతో సత్సంబంధం కలిగియుండడం ఆత్మకు సంబంధించిన విషయం: ఒక వైపు ప్రేమించే, కరుణచూపే ఆత్మ శ్రేష్ఠమైన దానినే నమ్మి యితరులను లేవనెత్తి వారికి సహాయపడేలా చేస్తుంది. మరోవైపు కఠినమైన, జాలి చూపని ఆత్మ, "వాడి బాధలు (వాడికి జరగవలసిందే జరగని) వాడే పడని" అనే రీతిలో ఉంటుంది.

## యేసు ఏమి వాగ్దానం చేశాడు (7:1బి, 2)

### దయ యొక్క ఆవశ్యకత

"తీర్పు తీర్చకుడి" (1ఏ వచనం) అని యేసు చెప్పిన తరువాత, "అప్పుడు మీకు

తీర్పు తీర్చబడదు" (1బి వచనం) అని తెలియజేస్తున్నారు. తరువాత 2వ వచనంలో యిలా తెలియజేస్తున్నాడు: "మీరు తీర్పు తీర్చు చొప్పుననే మిమ్మును గూర్చియు తీర్పు తీర్చబడును, మీరు కొలుచు కొలత చొప్పుననే మీకును కొలవబడును." ఈ మాట ఈ భూమిమీద కొంత వరకు నిజమే. జీవితం అద్దంవంటిది: మనం యితరుల విషయంలో ఎలా వ్యవహరిస్తామో, అదే మన విషయంలోనూ జరుగుతుంది. లూకా పేర్కొన్న కొండమీది ప్రసంగ పాఠంలోని భాగం యిది:

> తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మును గూర్చి తీర్పు తీర్చబడదు; నేరము మోపకుడి, అప్పుడు మీ మీద నేరము మోపబడదు; క్షమించుడి, అప్పుడు మీరు క్షమింపబడుదురు; ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును; అణచి, కుదిలించి, దిగజారునట్లు, నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడునని చెప్పెను[7] (లూకా 6:37, 38).

LB అనే తర్జుమాలో లూకా 6:37 వచనం యిలా వ్రాయబడింది "యితరుల విషయంలో దయ కలిగియుండుడి, అప్పుడు వారును మిమ్ములను అలాగే చూతురు."

దీని నేపథ్యాన్ని పరిశీలిస్తే యేసు *దేవుని* తీర్పు గురించి మాట్లాడుతున్నారు. త్వరలో లేదా కొద్ది కాలం తరువాతనైనా మనం దేన్ని విత్తుతామో దాన్నే కోయాలి (గలతీయులకు 6:7) అన్న సూత్రం ప్రపంచమనే వస్త్రంతో నేయబడియుంది. మొర్దెకై కొరకు హామాను తయారు చేయించిన ఉరికంబముపై హామానే ఉరి తీయబడ్డాడు (ఎస్తేరు 7:10). "గొయ్యి త్రవ్వువాడు దానిలో పడును; కంచె కొట్టి వానిని పాము కరుచును" అని ప్రసంగి 10:8లో చూస్తాము. నిజం చెప్పాలంటే, మత్తయి 7:1, 2 వాక్య భాగం దేవుని *నిత్య* తీర్పును గురించి మాట్లాడుతుంది (7:21–27 చూడు). ఒక రోజున మనమందరం దేవుని యెదుట నిలువబడి "మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను" (రోమీయులకు 14:12). అంతములో, ఈ తీర్పేయుంటుంది.

మీరు ధవళ సింహాసనం యెదుట నిలువబడి (ప్రకటన 20:11) యితరులకు తీర్పు మీరిచ్చిన విధంగానే, అదేరకమైన తీర్పు మీరు పొందుకుంటున్నట్లు, యితరులకు మీరు కొలచిన కొలతతోనే మీకును కొలువబడుతున్నట్లు ఊహించుడి. ఈ రీతిలో మీరు తీర్పుపొందిన తరువాత, మీరు కుడివైపునకు వెళతారా లేక ఎడమవైపునకు వెళతారా (మత్తయి 25:31–33)? యాకోబు పత్రికలోని ఈ మాటలను గమనించండి: "కనికరము చూపనివాడు కనికరము లేని తీర్పునొందును" (యాకోబు 2:13ఎ).

**ఇంగిత జ్ఞానం యొక్క ఆవశ్యకత**

మత్తయి 7:1–12 వాక్య భాగంలో కనబడే అభిప్రాయములకు మనం కొంత ఇంగిత జ్ఞానాన్ని ఉపయోగించాలని చెప్పాలనుకుంటున్నాను. కేవలం ఈ లోకంలో మనం తీర్చే తీర్పు దేవుని తీర్పుకి ప్రమాణికం కాదు అన్న విషయాన్ని 1 మరియు 2 వచనాలలో యేసు చెప్పడం లేదు. ఒక వ్యక్తి ఎలా జీవిస్తున్నాడన్న విషయంలో సంబంధం లేకుండా అందరూ మంచిగా ఉన్నారనుకుని మనం అభిప్రాయపడితే, దేవుడు కూడ ఆత్మీయంగా అందరూ అన్నిటిని గ్రహించినా గాని, 7:1, 2 వాక్యభాగపు ఈ తరహా భావములను అలవాటుగా మనం గుర్తించాలి. తన బోధనలను విని, గ్రహించి, వాటి చొప్పున చేయువాడు బండమీద

తన యింటిని కట్టుకొనిన బుద్ధివంతుని *పోలి* యున్నాడని (7:24, 25) ప్రసంగం చివరిలో యేసు చెప్తున్నారు.

**తగ్గింపు స్వభావపు ఆవశ్యకత**

యేసు దేనిని నొక్కి చెప్తున్నారు? మిగిలిన సూత్రములలో దీనిని చూడండి. మనము ఎంత ఖచ్చితంగా తీర్పు నిచ్చినా గాని, మనము దేవుడు కాదు, పౌలు యిదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాడు:

> పరుని సేవకునికి తీర్పు తీర్చుటకు నీవెవడవు? అతడు నిలిచియుండుటయైనను పడి యుండుటయైనను అతని సొంత యజమానుని పనియే; ... (రోమీయులకు 14:4).

> ... మీ చేతనైనను, ఏ మనుష్యుని చేతనైనను నేను విమర్శింపబడుట నాకు మిక్కిలి అల్పమైన సంగతి; నన్ను నేనే విమర్శించుకొనను. నాయందు నాకు ఏ దోషమును కానరాదు; అయినను ఇందువలన నీతిమంతుడనుగా ఎంచబడను. నన్ను విమర్శించువాడు ప్రభువే. కాబట్టి సమయము రాకమునుపు, అనగా ప్రభువు వచ్చు వరకు దేనిని గూర్చియు తీర్పు తీర్చకుడి. ఆయన అంధకారమందలి రహస్యములను వెలుగులోనికి తెచ్చి హృదయములలోని ఆలోచనలను బయలుపరచునప్పుడు, ప్రతివానికిని తగిన మెప్పు దేవునివలన కలుగును (1 కొరింథీయులకు 4:3–5).

ఈ మాటలను జాన్. ఆర్. డబ్ల్యూ. స్టాట్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు: "జంతువులకు, మనకు మధ్య వ్యత్యాసం తెలిపే వివేచన మరియు విచక్షణా జ్ఞానాన్ని వదలిపెట్టి మనుష్యులవలె ఆగిపోక, విడిచిపెట్టక (మనలను న్యాయాధీశులుగా) హెచ్చించుకుని దేవునివలె ఉండాలన్న గర్వాంధత్వమును విడిచిపెట్టి న్యాయవిమర్శ చేయాలి అని యేసు తెలియజేస్తున్నాడు."[8] మనము దేవుడు కాదు కాబట్టి మన స్వచిత్తముతో చేసే న్యాయ విమర్శ సరి అయినది కాదు. మనతోటివారు, అలాగే మనము దేవుని ఎదుట నిలువబడవలసియుంది. అప్పుడు దేవుడు అంత్య తీర్పును వెలువరిస్తాడు అన్న విషయాన్ని యితరులతో మన సంబంధముల విషయంలో గుర్తుంచుకోవాలి. కాబట్టి యితరులతో మనం మెలిగేటప్పుడు దయతో, కనికరముతో, సహనముతో ఉందాము.

## ముగింపు

యితరులతో మన సంబంధాలు సభ్యంగా ఉండాలంటే, యితరులను విమర్శచేసే వైఖరిని మానుకోవాలన్న విషయాన్ని మత్తయి 7:1–12 వాక్య భాగంలో మొదటిగా ప్రభువు తెలియజేస్తున్నారు. మన వాక్య భాగంనుండి మరికొన్ని ఐదు విషయాలను తరువాత పాఠములో మనం నేర్చుకుంటాము. మనం యితరులతో సఖ్యంగా ఉండాలంటే ...

- మన స్వంత జీవితాలలో అవసరమైన మార్పులను మనం చేసుకోవాలి (3–5 వచనాలు).
- యితరులకు సహాయపడుటకు మనం చేసే ప్రయత్నంలో సున్నితత్వం, తగ్గింపు స్వభావం ఉండాలి (5 వచనం).
- ఏ ఒక్కరూ ఒకేలా ఉండరని, ఏ శోధనలో ఎలా వ్యవహరించాలో మనం

తెలుసుకోవాలి (6 వచనం).

- మనం దేవుని మీదనే ఆధారపడాలి (7-11 వచనాలు).
- మనం బంగారు సూత్రాలను అనుసరించి నడుచుకోవాలి (12 వచనం).

ఇతరులతో మన సంబంధాల గురించి చర్చించాము. దేవునితో మన సంబంధమును గురించి కొన్ని మాటలు చెప్పి ముగిస్తాను. ఎవరయితే ఆయనయందు నమ్మికయుంచి బాప్తిస్మం పొందుతారో వారు రక్షింపబడతారని (మార్కు 16:16) యేసు చెప్పారు. అట్టివారు మరణమువరకు నమ్మకముగా ఉన్నట్టయితే జీవకిరీటము వారికియ్యబడుతుంది (ప్రకటన 2:10). పాపము చేసిన క్రైస్తవులు పశ్చాత్తాపపడి, ప్రార్థనచేసేవారు క్షమింపబడతారని యేసు తన అపొస్తలుని ద్వారా తెలియజేస్తున్నారు (అపొస్తలుల కార్యములు 8:22). యిది నా బోధ కాదు, దేవుని వాక్యం బోధిస్తున్న సంగతులు. ఈ బోధనల పట్ల మీ అంగీకారం - లేదా తిరస్కారం - శాశ్వతమకాలం మీరెక్కడ ఉంటారన్న విషయాన్ని స్పష్టం చేస్తుంది (మత్తయి 7:21-23, 24-27). మీరు విశ్వాసిగా ఉండాలంటే లేదా తిరిగి దేవునితో పునరుద్ధరింపబడాలంటే, దీన్ని గైకొనండి.

---

సూచనలు

[1]"తీర్పుతీర్చవద్దు" అన్న పాఠము "క్రీస్తు జీవితం, 2" సంచికలోని పాఠం యొక్క పునర్విమర్శన. [2]"తీర్పు" అను మాట వర్తమాన కాల రూపంలో ఇయ్యబడింది. యిది జరుగుతున్న పనిని సూచిస్తుంది. [3]Charles B. Williams, *The New Testament: A Translation in the Language of the People* (Chicago: Moody Press, 1949), 23. [4]కొండమీది ప్రసంగంలో శాస్త్రులు పరిసయ్యులు గురించి చెప్పిన మాటలను యిదివరకే చూశాము. [5]యిది అమెరికాలో సత్యం. దీన్ని మీ ప్రాంతానికి అనుగుణంగా మలుచుకొనండి. [6]మీ శ్రోతలకు అర్థమయ్యే తీర్పులు, విమర్శలను గురించి వివరించండి. [7]దాతృత్వపు ఆశీర్వాదములను గురించిన గొప్ప వాక్య భాగం లూకా 6:38. ఇది అన్ని రకాల యిచ్చుటను గురించి చెప్పబడింది. ప్రత్యేకముగా కనికరమును "చూపువాడు" కనికరమును "పొందును." [8]John R. W. Stott, *The Message of the Sermon on the Mount,* The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1978), 177.